ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH
Wednesday , June 21, 2006 23:39 hrs IST

# 'టాంటెక్స్' ఆధ్వర్యంలో తెలుగు కుటుంబవేడుకలు

(ఈనాడు-ఇంటర్‌నెట్ డెస్క్)



టెక్సాస్: తెలుగు అసోసియేషన్ నార్త్ అమెరికా (టాంటెక్స్) ఆధ్వర్యంలో తెలుగు కుటుంబ వేడుకలు ఘనంగా జరిగాయి. టెక్సాస్‌లోని గ్రేవ్‌వైన్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ వేడుకలకు ప్రవాసాంధ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'టాంటెక్స్' ప్రత్యేక కార్యక్రమాలకు ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ప్రసాద్ తోటకూర రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక కార్టర్ రక్తనిధి సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కుటుంబ వేడకలకు పెద్దలు, పిల్లలతో సహా అందరూ ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.



పెద్దల కోసం ' నాటి కాలం నుండి'( పాత పాటల గానాలాపన) 'రంగోళి'(ముగ్గుల పోటీ) ఇతర భాషా పదాలు వాడకుండా తెలుగులోనే మాట్లాడటం ' తెలుగులో ఒక నిముషం' ... తదితర కార్యక్రమాల్లో పెద్దలు చురుగ్గా పాల్గొన్నారు.

బాలల కోసం 'తెలుగు పదసంపద' 'ఫ్యాన్సీ దుస్తులు' ... తదితర కార్యక్రమాల్లో బాలలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

విజేతలకు శాంత పులిగండ్ల బహుమతులు అందించారు. కార్యక్రమాలకు చేయూత అందించిన ప్రాయోజకులకు శేషారావు బొడ్డు కృతజ్ఞతలు తెలిపారు.